





కీస్ హైస్కూల్ ఆవరణలో..

# బెంగాలీ.. సింధూర కేళి

సికింద్రాబాద్‌లోని కీస్ హైస్కూల్ ఆవరణలో భాగ్య సంస్కృతి సంగ్ ఆధ్వర్యంలో బెంగాలీ వారు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ''సింధూర కేళి'' కార్యక్రమంలో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు కుంకుమ తిలకం దిద్దుకున్నారు. స్వీట్స్ పంచిపెట్టి ఆటపాటలతో అమ్మవారిని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. అదేవిధంగా ఎన్టీఆర్ స్టేడియంలో బెంగాలీలు ''సింధూర కేళి'' కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







ఎన్టీఆర్ స్టేడియంలో..





అంబర్‌పేట గ్రౌండ్‌లో..

## రావణ దహనం కదిలొచ్చిన జనం

చెడుపై విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా వేడుకలు నగర వ్యాప్తంగా ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో కీలక ఘట్టమైన రావణ దహనం కార్యక్రమాన్ని పలు మైదానాల్లో వందలాది మంది కేరింతల మధ్య నిర్వహించారు.



## దసరా వేడుకల్లో మేయర్

బంజారాహిల్స్, అక్టోబర్ 24 : బంజారాహిల్స్ రోడ్ నం.12 ఎన్‌బీటీనగర్‌లోని హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో శ్రీ స్వయంభూ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విజయ దశమి వేడుకల్లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.





నవరాత్రులు రోజుకో అలంకరణలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన భక్తులు అమ్మవారిని గంగమ్మ ఒడికి చేర్చారు. మంగళవారం దుర్గం చెరువులో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 24 : ధర్మాన్ని కాపాడటంతో పాటు ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని శ్రీశ్రీశ్రీ త్రిదండి వేదాంత రామానుజ జీయర్ స్వామి అన్నారు. సోమవారం కోఠిలోని ఇసామియాబజార్‌లో 55 అడుగుల దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక నిర్వాహకులు గులాబ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ త్రిదండి వేదాంత రామానుజ జీయర్ స్వామి

